691) ఆహిరి

ప॥ సేయరానిచేతలెల్లా జేసితి నేను నీ- । కాయగంటివాడ నేను గతిచూపవయ్యా ॥

చ॥ శరణాగతుల గూడి జ్ఞానము దొంగిలినాడ । అరిది నీకర్మ పుటాజ్ఞలు మీరినవాడ ।
సరి బ్రపంచకులముజాడ వాసినవాడ । ధరణి నీతప్పులకు దండ యేదయ్యా ॥

చ॥ బహుసంసారములెల్ల బంచల దోసినవాడ । సహజనింద్రియముల జారినవాడ ।
మహి నాపుట్టుగులకే మరి బొమ్మబెట్టినాడ । విహిత మిందుకు నేది విధి చెప్పవయ్యా ॥

చ॥ గురుమంత్రమునకు గొండెము చెప్పినవాడ । పరకాంతలగూడేలోకభయము మానినవాడ ।
సిరులమించినయట్టిశ్రీవేంకటేశ నిన్ను । మరిగి శరణంటిని మన్నించవయ్యా ॥